ప్రజాశక్తి
గురువారం 5 జూన్ 2025
8 పేజీలు




విశాఖపట్నం



అనకాపల్లి

హామీలు గాలికి..!



నాడు గొండుపాలెంలో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

- సుగర్ ఫ్యాక్టరీలపై మాట తప్పిన ప్రభుత్వం
- నిర్వాసితుల గోడు పట్టని వైనం
- యువతకు దక్కని ఉపాధి
- కూటమి ఏడాది పాలనపై పెదవి విరుపు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

'మా ప్రజలకు అన్యాయం చేయకండి. మూడు నియోజకవర్గాలకు ఆధారంగావున్న సుగర్ ఫ్యాక్టరీని ఆధునికీకరణ చేయాలి' అని ఇటీవల జరిగిన టిడిపి జిల్లా మహానాడులో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలు కూటమి ప్రభుత్వ ఏడాది పాలన తీరును ప్రతిబింబిస్తున్నాయి. టిడిపి సీనియర్ నేత అయిన ఆయనే బహిరంగంగా తన అసంతృప్తిని వ్యక్తంచేశారంటే ఇక సాధారణ ప్రజల్లో ఇంకెంత అసంతృప్తి గూడుకట్టుకొని వుందో ఇట్టే అర్థం చేసుకోవొచ్చు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో వివిధ తరగతుల సమస్యలు పెరిగాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుకు ఒక అడుగూ ముందుకు పడలేదు. ప్రధానంగా జిల్లాలో మూతపడ్డ తాండవ, ఏటికొప్పాక, తుమ్మపాల సహకార చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారు. మూడు సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించలేదు సరికదా, గోవాడ సుగర్ ఫ్యాక్టరీని సవ్యంగా నడిపించకుండా కూటమి సర్కారు సమస్యలు సృష్టిస్తోంది. చెరుకు సరఫరా చేసిన రైతులకు బిల్లులు చెల్లించలేని దుస్థితికి చేరేలా చేసింది. ఆధునికీకరణ మాట మర్చింది.

విసిఐసి నిర్వాసితులకు పరిహారం, పునరావాసం, ఉపాధి, మేజర్లకు ప్యాకేజీ వంటి సమస్యలు యథాతథంగా కొనసాగుతున్నాయి. ఎన్ఎఒబి నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ప్రచార సభలో హామీ ఇచ్చిన చంద్రబాబు తరువాత ఆ ఊసే మరిచారు. రైవాడ, పెద్దేరు, తాండవ, కోనాం జలాశయాల ఆధునికీకరణ, ఆయకట్టు స్థిరీకరణ ఊసెత్తడం ఎమ్మెల్యేలు మానేశారు. ఇపిడిసిఎల్‌లో విలీనం చేసిన కశింకోట సహకార విద్యుత్ సంస్థను సహకార రంగంలో కొనసాగేలా చేస్తానని, బరోడా తరహాలో అనకాపల్లి డంపింగ్‌యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని అనకాపల్లి సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ కార్యరూపందాల్చలేదు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడిచేసి పరిష్కరించే ప్రయత్నం చేయడంలేదు. రైవాడ సుగర్ ఫ్యాక్టరీ

మిగతా 2లో..



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నమ్మి రమణ

సమ్మె విరమిస్తున్నాం

- ఉపాధి, హక్కుల రక్షణకు ఆందోళన కొనసాగుతుంది
- విశాఖ ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాలు

వార్త మెయిన్‌లో..

రేపటి నుండి పోర్టు వెంకన్న కల్యాణోత్సవాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్: పోర్టు ఏరియాలోని శ్రీ శృంగమణి పర్వతంపై వెంకటేశ్వరస్వామి వారి తిరుకల్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాసరావు బుధవారం మీడియాకు తెలిపారు. ఈ నెల 6 నుండి 12వ తేదీ వరకూ కల్యాణ వేడుకలు జరుగుతాయన్నారు. కల్యాణం 7వ తేదీ సాయంత్రం 7 గంటలకు జరుగుతుందని, 8న సాయంత్రం 6 గంటలకు గరుడ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ, 9 న సాయంత్రం 5 గంటలకు మిగతా 2లో..

వైసిపి ఆధ్వర్యాన 'వెన్నుపోటు' నిరసనలు

వార్త 7లో..

సందడిగా కూటమి ఏడాది పాలన సంబరాలు

వార్త 6లో..



మాట్లాడుతున్న మయూర్ అశోక్

డిఎస్‌సి నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

వార్త 2లో..

పల్లా వ్యాఖ్యలపై సర్వత్రా ఆగ్రహం

ఉక్కు అంశంపై అవాస్తవాలు చెప్పడంపై మండిపాటు

నాటికీ, నేటికీ ఆయన మాటల్లోని తేడాను గుర్తు చేసుకుంటున్న కార్మికులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ఉక్కు కార్మికుల అంశంపై గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆయన వ్యాఖ్యలను ఇప్పటికే విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి, ఉక్కు కార్మిక సంఘాలు ఖండించాయి. ప్లాంటులో 450 మంది ఘోస్ట్ ఎంప్లాయీస్ సంతకాలు పెట్టి, పనులు చేయకుండా లక్షల జీతాలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే పల్లా అవాస్తవాలను పేర్కొనడంపై పలువురు మండిపడుతున్నారు. ఉక్కు యాజమాన్యం, ప్రభుత్వం వారి చేతుల్లోనే ఉన్నాయని, ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అటువంటి ఘోస్ట్ కార్మికుల పేర్లను వెంటనే ప్రజల ముందు బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేగానీ అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదంటున్నారు.

నాడు - నేడు.. పల్లా ఇలా..

ఎన్నికల సమయంలో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడి ఉంటానని పల్లా పదేపదే చెప్పుకొచ్చారు. గెలిచిన తరువాత జరిగిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ 'ఈరోజు పల్లా శ్రీనివాస్ ఇంతటి భారీ మెజారిటీతో ఎలా గెలిచాడు. ఏ మాయ చేసి ఈ మెజారిటీ సాధించాడు' అని ఎవరైనా అడిగితే 'నేను ఏ మాయా చేయలేదు. స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షిస్తానని చెప్పిన తర్వాతే ఈ మెజారిటీ వచ్చిందని చెబుతాను' అంటూ చెప్పుకొచ్చారు. ఉక్కు కార్మికుల రుణం తీర్చుకుంటానని నాడు అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు, నిర్వాసితులకు పూర్తిగా భరోసా కల్పిస్తానని స్పష్టం చేశారు. తాజాగా ఆయన తన అసలు నైజాన్ని బయటపెట్టారు. ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులపై విషం కక్కుతూ అక్కడ వందల మంది పని చేయకుండా జీతాలు తీసుకుంటున్నారని, ప్లాంట్‌కు తాము కష్టపడి రూ.11440 కోట్ల ప్యాకేజీ తెచ్చామని, దీనిని జీతాలకు పంచుకుంటూపోతే నాలుగైదు సంవత్సరాలలో స్టీల్‌ప్లాంట్ మూతకు గురవ ఴుతుందని ఆయన చెప్పుకొచ్చారు. ఇదే విషయంపై కార్మిక నేతలు స్పందిస్తూ జీతాలు లేకుండా కార్మికులు పనిచేయాలా ?, కార్మికులు, వారి కుటుంబాలను కష్టాల్లోకి నెట్టి కంపెనీని నడుపుతారా, ఇది టిడిపి విధానమా ? అని ప్రశ్నిస్తున్నారు.



పల్లా శ్రీనివాసరావు (ఫైల్)

యువ దర్శకులు విజయవంతం కావాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సినిమా రంగంలో నూతన టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న యువదర్శకులు విజయవంతం కావాలని సినీ నిర్మాత, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకష్ణ శ్రీనివాస్ ఆకాంక్షించారు. బుధవారం ఫ్యామిలీ ప్యాక్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణ సారధ్యంలో ఆర్‌కె మీడియాహౌస్ సహ సమర్పణలో వైజాగ్‌కి చెందిన యువదర్శకుడు రత్నం రామ్‌గోపాల్ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రొడక్షన్ నెంబర్ 3 చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే వంశీకష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నూతన ఒరవడిలో చిత్రాన్ని నిర్మించి ఎంతోమంది యువదర్శకులు విజయవంతం అయ్యారని అదేకోవలో ఈ చిత్రం కూడా భారీ విజయవంతం అవుతుందని ఆశిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా సినిమాబృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఆర్‌కె మీడియాహౌస్ అధినేత బి.రవికాంత్, జర్నలిస్ట్ లఖినేని బాలకృష్ణ, కవి,రచయిత సత్తివాడ శ్రీకాంత్, సహాయ దర్శకుడు నాని రిషి పాల్గొన్నారు.

మ్యాక్స్ ఫ్యాషన్ నుండి కొత్త కలెక్షన్

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ మ్యాక్స్ ఫ్యాషన్ నుండి నూతన వస్త్ర శ్రేణి డిస్నీ లిలో అండ్ స్టిచ్ పేరుతో నూతన కలెక్షన్ వస్త్రాలను బుధవారం విశాఖపట్నం సిరిపురం విఐపి రోడ్‌లో ఉన్న మ్యాక్స్ షోరూంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మ్యాక్స్ ఫ్యాషన్ డిప్యూటీ సిఇఒ సుమిత్ చందన మాట్లాడుతూ ఈ నూతన కలెక్షన్‌ను పిల్లలు, యువత కోసం ప్రత్యేకంగా రూపొందించామని వినియోగదారులను ఆకర్షిస్తాయన్నారు. మే 24న ముంబైలో ఈ కలెక్షన్‌ను ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో డిస్నీ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఇండియా డైరెక్టర్ ప్రియా నిజారా పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

హామీలు గాలికి..!

ఆయకట్టు స్థిరీకరణ మాట మరిచి, జలాశయంపైన అదానీకి చెందిన పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టుకు అనుమతులిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ప్రజలకు అన్యాయం తలపెట్టింది.

తాండవ, వరహ నదుల వరద నీరు గ్రామాల్లోకి రాకుండా గట్లు నిర్మిస్తామని చెప్పిన మాటలు ఎన్నికలకు పరిమితమయ్యాయి. విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కూటమి ఎమ్మెల్యేలు, విశాఖ, అనకాపల్లి ఎంపీలు శ్రీభరత్, సిఎం రమేష్ కనీస ప్రయత్నం చేయలేదు. విశాఖ స్టీల్‌ను బలహీనపరిచి, నక్కపల్లిలో మిట్టల్ స్టీల్‌ను ప్రోత్సహించే ప్రభుత్వ కుట్రలకు వీరు తోడుగా వున్నారు. అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో ప్రయివేటు వ్యక్తులకు కారుచౌకగా స్థలాలు, భూములు కేటాయించి వారికి సంపద సృష్టిస్తున్నారు తప్పితే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలను ప్రభుత్వం చేపట్టలేదు. పంచగ్రామాల సమస్య తీర్చలేదు. ఇచ్చిన హామీల్లో పింఛన్ల పెంపు తప్ప 'సూపర్ సిక్స్'ను ప్రభుత్వం అమలుచేయలేదు. పింఛన్లు పెంచిన ప్రభుత్వం లబ్ధిదారుల సంఖ్యను తగ్గించడంతో వారిలో ఆందోళన వ్యక్తమవుతోంది.

రేపటి నుండి పోర్టు వెంకన్న కల్యాణోత్సవాలు

పండిత గోష్ఠి మహదాశీర్వచన ఉంటాయన్నారు. 10వ తేదీ సాయంత్రం 5 గంటలకు శ్రీ స్వామివారి తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. 11న ఉదయం 8 గంటలకు సముద్ర స్నానం, అన్నదానం ఉంటుందన్నారు. సాయంత్రం 6 గంటలకు చోరోత్సవం, 12 న సాయంత్రం 6 గంటలకు పుష్పాంజలి ఉంటుందన్నారు. 22 వ తేదీన 16 రోజుల పండుగ పాలికా విసర్జనంతో ఉత్సవాలు ముగుస్తాయని చెప్పారు. ఉత్సవాలను ఎమ్మెల్యే వంశీకష్ణ శ్రీనివాస్ ప్రారంభిస్తారని తెలిపారు.

పోలీసుల దాడిని మంత్రి అనిత సమర్థించడం సరికాదు

ప్రజాశక్తి - విశాఖపట్నం : ముగ్గురు యువకులపై తెనాలి పోలీసుల బహిరంగ దాడిని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సమర్థించడాన్ని మానవ హక్కుల వేదిక (హెచ్‌ఆర్‌ఎఫ్) తప్పుపట్టింది. చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కలిగిన మంత్రి పోలీసు దాడిని సమర్థించడం రాజ్యాంగ బాధ్యతకు విరుద్ధమని పేర్కొంది. తప్పుచేసిన పోలీసు సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి బదులు వారిని వెనకేసుకురావడం మంత్రి బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తుందని హెచ్‌ఆర్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.రాజేష్, ఎపి, తెలంగాణ సమన్వయ కమిటీ సభ్యులు విఎస్.కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'పోలీసు హింసను సమర్థించి ప్రమాదకరమైన ఒక నమూనాను మంత్రి సష్టించారు. తప్పు చేసినవారికి కులం, మతం ఉండదని తేలిగ్గా మాట్లాడ్డం మంచిదికాదు. పోలీసు దాడిపై ఏ మాత్రమూ పశ్చాత్తపం పడకుండా, పోలీసు హింసను ఇంత బహిరంగంగా అనిత తప్ప ఇంతవరకు ఎవరూ సమర్థించలేదు. ఘటనకు బాధ్యత వహిస్తూ మంత్రి వంగలపూడి అనిత తన పదవికి రాజీనామా చేయాలి. రాజ్యాంగ విలువలను కాపాడాలి' అని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

డిఎస్‌సి నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 6 నుంచి 30వ తేదీ వరకూ నిర్వహించనున్న డిఎస్‌సి పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, పక్కా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. బుధవారం తన ఛాంబర్‌లో ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 12 కేంద్రాల్లో పరీక్షల జరగనున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. జూన్ 6 నుంచి 30వ తేదీ వరకు డిఎస్‌సి షెడ్యూల్ ఉంటుందని, సుమారు 57,895 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

జిల్లాలో కొమ్మాది చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్, పెద గంట్యాడ ఎస్‌విఎస్. సొల్యూషన్స్, షీలానగర్, చిన ముషిడివాడ-1,2 ఐయాన్ డిజిటల్ సెంటర్లు, ఎన్‌ఎస్‌టిఎల్ సమీపం లోని ఎడిజెడ్ ఆర్వోనా డిజిటల్, మధురవాడ, రుషికొండ గాయత్రి విద్యాపరిషత్, దువ్వాడ విజ్ఞాన్, కాపు జగ్గరాజుపేట విజ్ఞాన్, శొంఠ్యాం ఎన్‌ఎస్‌ఆర్‌ఐటి, నర్వా విట్స్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆన్‌లైన్ విధానంలో ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకూ, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 వరకూ రెండు పూటలా పరీక్ష నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందుగా హాజరు కావాలని, హాల్ టిక్కెట్‌తో పాటు తప్పనిసరిగా ఆధార్ లేదా ఏదైనా గుర్తింపు కార్డును తీసుకురావాలని సూచించారు. కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్ కుమార్, ఎస్‌ఎస్‌ఎ పిఒ చంద్రశేఖర్, డిఎంహెచ్ఒ డాక్టర్ పి.జగదీశ్వరరావు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF JUNIOR CIVIL JUDGE AT KOTHAVALASA
I.A. 68/2023 IN O.S. 98/2021

Between:
V Narasimha Murthy . . . Plaintiff
And:
Gompa Jagannadham and others . . . Defendants

To
D-1: Gompa Jaganadham R/o D.No.13-7/12 Rathnagiri Nagar, Sujatha Nagar, Pendurthi, Visakhapatnam
D-3:. Meesala Rama Rao, R/o.60-21-8/1, Prakash Nagar, Malkapuram, Vishakhapatnam
D-4: Vadlamani Mani, R/o. 11-181, Shree Shirdi Sai Saraswathi Nilayam, Gopalapatnam, Vishakhapatnam.
D-5: Vadlamani Appalanarasimham, R/o. 11-181, Shree Shirdi Sai Saraswathi Nilayam, Gopalapatnam, Vishakhapatnam

NOTICE

Please take notice that the above named plaintiff filed a suit against you in OS 98/2021 and the matter stands posted to **19.06.2025.** on that day you have to attend personally or through an advocate attend before the Honourable court at **10:30 AM** failing which the matter will be decided exparte in your absence.

P RAMESH BABU
Advocate, Visakhapatnam

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గాజువాక వారి కోర్టులో
I. P No. 3/2024

Between:
పల్లెటి విజయ ...పిటిషనర్
AND
చోడిపిల్లి నందిని మరియు 12 వగైరాలు ...రెస్పాండెంట్

నోటీసు.

To
రెస్పాండెంట్స్ :
1.చోడిపిల్లి నందిని, భర్త చోడిపిల్లి రాజు, డోర్ నెం.15-3-108/3, గంగవరం, విశాఖపట్నం-44.
2. కంబాల జగదీశ్వరి, భర్త లేటు నూక రాజు, డోర్ నెం. 15-3-41/1, గంగవరం, విశాఖపట్నం-44.
3. సూదుల నరసమ్మ, భర్త సూదుల జగన్నాదం, డోర్ నంబర్ 15-3-24/5, గంగవరం, విశాఖపట్నం-44.
4. యెరిపిల్లి పొలితల్లి @ పోలమ్మ, భర్త లేటు సోములు, డోర్ నెం.15-3-24/5, గంగవరం, విశాఖపట్నం-44.
5. వాసుపల్లి మాసేనమ్మ, భర్త లేటు పరదేశి, డోర్ నెం.15-1-142, గంగవరం, విశాఖపట్నం-44.
6. గరికిన మహేశ్వరి @ అరికమ్మ, భర్త దుర్గాజీ, డోర్ నంబర్ 15-3-22/1, గంగవరం, విశాఖపట్నం-44.
7. పెర్ల పెంటమ్మ, భర్త మాసేను, డోర్ నెం.15-1-243, గంగవరం, విశాఖపట్నం-44.
8. పెర్ల అప్పల మోహనరావు, తండ్రి ధనరాజు, డోర్ నెం.17-50-99, గంగవరం, విశాఖపట్నం-44.
9. చింతకాయల గోవింద @ రమణ, తండ్రి తెలియదు, డోర్ నెం.15-4-99 నివాసి, గంగవరం, విశాఖపట్నం-44.
10. చింతకాయల రత్నం @ జగ్గమ్మ, భర్త గోవింద @ రమణ, డోర్ నెం.15-3-42/4, గంగవరం, విశాఖపట్నం-44.
11. పెర్ల గంగరాజు, తండ్రి గంగులు ఊటప్ప, గంగవరం నివాసి, పెదగంట్యాడ మండలం, విశాఖపట్నం-44.
12. యజ్జల రాధమ్మ @ రాతలమ్మ, కుమార్తె ముసలయ్య, గంగవరం, పెదగంట్యాడ మండలం, విశాఖపట్నం-44.
13. ఆర్జిల ధన రాజు, తండ్రి లేట్ అప్పారావు, గంగవరం ఆర్.హెచ్.కాలనీ, పెదగంట్యాడ, విశాఖపట్నం-44.

పైన ఉదహరించిన పిటిషనర్ మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గాజువాక వారి కోర్టులోపై I. P.No. 3/2024 మీపై దాఖలు చేసి ఉన్నందున మీ హాజరు నిమిత్తం **తేదీ:18-06-2025కు** వాయిదా అయి ఉన్నది. కావున మీకు ఎటువంటి ఆక్షేపనులు, అభ్యంతరములు ఉన్నయెడల **తేదీ:18-06-2025 ఉదయం 10:30 నిమిషములకు** స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని, హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియజేయగలరు, లేనియెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడునని తెలియపరచడం అయినది.

(By Court order)
కె.సీతామహాలక్ష్మి, న్యాయవాది, గాజువాక
ఫోన్ నెం.9848441154

IN THE HON'BLE COURT OF THE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VISAKHAPATNAM
O.S.1435/2024

Between:
Smt. Isukapalli Nagamani ...Plaintiff
And:
Sri Kolusu Appa Rao ...Defendant

SUMMONS

To,
The Defendant:
Sri Kolusu Appa Rao,
S/o. Appa Rao,
R/at D.No.10-13-06,
Opp. Ramalayam Dhamuvari Street
Old Jail Road, Visakhapatnam.

Please take notice that the Hon'ble Court was pleased to order notice to you in the above suit O.S.1435/2024 through this publication. Therefore, you are hereby called upon to appear before the Hon'ble Court on **23-06-2025** at **10:30 A.M.**, personally through an Advocate. If you fails to appear before the Hon'ble Court on that day the matter will be heard in your absence and necessary orders will be passed.

(By Order of the Hon'ble Court)
S. RAVI
Advocate
Visakhapatnam,
Cell: 8074774622.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.P. 19/2024

Between:
Sri Jagannadha Chaini,
S/o. Chandu Lal Chaini,
R/at D.No.37-10-189,
Murali Nagar, Visakhapatnam-07 ....Petitioner
And:
B. Chaitanya & 6 others ...Respondents

NOTICE

To,
R-6: Kinnara Capitals Private Ltd.,
Formerly known as
M/s. Visage Holdings & Finance (P) Ltd., Rep. by its Senior Manager, H.No.353, 7th Main, Hal IInd Stage, Indira Nagar, Bangaloru-560038.

Please take notice that the above named petitioner filed the above Insolvency petition for declaring him as insolvent against you & others and the Hon'ble Court was pleased to order notice to you (R-6) and the matter stands posted to **25-06-2025** for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **25-06-2025** at **10:30 A.M** in the above Court, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
KAMSU PRABHAKAR
Advocate,
Visakhapatnam,
Cell: 9848338408.

IN THE HON'BLE COURT OF THE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S.1290/2024

Between:
Smt. Beesetty Manga & others ...Plaintiffs
And:
Beesetty Lakshmi & others ...Defendants

SUMMONS

To,
D-1: Beesetty Lakshmi,
W/o. not known to the plaintiffs, Hindu, aged about 60 years, R/at. D.No.57-25-8/9, Tummalapalem, Kancharapalem, Visakhapatnam.
D-2: Sri Beesetty Kamalakar,
S/o. not known to the plaintiffs, Hindu, aged 60 years, Rest-do-
D-3: Sri Beesetty Lokesh,
S/o. not known to the plaintiffs, Hindu, aged about 60 years, Rest-do-

Please take notice that the above named plaintiffs filed the above suit seeking to declare that the plaintiffs alone are the legal heirs of the deceased Late Ramana and other reliefs and the suit stands posted to **24-06-2025** for your appearance. All of you have to attend either in person or through your counsel on that day at about **10:30 A.M.** in the above stated Hon'ble Court, failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
V.S. PAVAN,
Advocate, Visakhapatnam.
Cell: 9848119594

IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P. 322/2022

Between:
M. Nookaratnam & others ...Petitioners
And:
P. Chitti Babu & 2 others ...Respondents

NOTICE

To,
Respondent No.1:
P. Chitti Babu,
S/o. Laxmmayya,
Aged 43 years, R/at C-54, Vanabangi Village, Pedabailu, Visakhapatnam.

Please take notice that the above named petitioners herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation and the matter stands posted to **26-06-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **26-06-2025** at 10:30 A.M. in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
M. MAHESWARA RAO,
Advocate
Visakhapatnam,
Cell: 9849429787.

విదేశీ విద్యార్థులు 'గీతం రాయబారులు'

ప్రత్యేక పట్టభద్రుల దినోత్సవంలో రిజిస్ట్రార్ డి.గుణశేఖరన్



పట్టభద్రులతో రిజిస్ట్రార్ గుణశేఖరన్ తదితరులు

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో స్టడీ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రవేశాలు పొందిన వివిధ దేశాల విద్యార్థులను అంతర్జాతీయంగా గీతం పేరు ప్రఖ్యాతులను విస్తరింప చేసే రాయబారులుగా పరిగణిస్తామని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ పేర్కొన్నారు. గీతంలో వివిధ కోర్సులు విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశాలకు తిరిగి వెళుతున్న విద్యార్థులకు బుధవారం నిర్వహించిన ప్రత్యేక పట్టభద్రుల కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థుల కోసం ప్రణాళికాయతంగా చర్యలు తీసుకుంటోందని, చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల ద్వారా తీర్చిదిద్దుతోందని తెలిపారు. విద్యార్థులు దేశానికి, సమాజానికి ఉపయోగపడేలా తమ మేధస్సును ఉపయోగించాలని పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత విద్య, పరిశోధనల ద్వారా తమ దేశాలకు ప్రయోజనం కలిగించే మానవ వనరులుగా మారాలని కోరారు. గీతం అంతర్జాతీయ విద్యా వ్యవహారాల విభాగం డైరక్టర్ కెపిసి.కిషన్ మాట్లాడుతూ, 43దేశాలకు చెందిన 450 మందికి పైగా విదేశీ విద్యార్థులు గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారని తెలిపారు. ఏటా విదేశీ విద్యార్థుల సంఖ్య పెరుగుతూ ఉండటంతో తదనుగుణంగా సౌకర్యాలపై దృష్టి సారించామని చెప్పారు. ఈ ఏడాది గీతం విశాఖ ప్రాంగణం నుంచి 42 మంది విదేశీ విద్యార్థులు ఇంజనీరింగ్, ఫార్మశీ, లా, సైన్స్, పారామెడికల్ కోర్సులతో పాటు మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తి చేసుకున్నారని వివరించారు. కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను డి.గుణశేఖరన్ అందజేశారు. కార్యక్రమంలో జిమ్‌సర్ బయోకెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ విశ్వకల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి - ఆరిలోవ : పాఠశాల విద్యా ప్రమాణాల పెంపుదలలో భాగంగా జిల్లా రిసోర్స్ పర్సన్లకు ఆరిలోవ, తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ కెఎల్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన ఎస్ఆర్‌పిలు పాఠశాల అకాడమిక్ క్యాలెండర్, సహిత విద్యలపై డిఆర్‌పిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు, రోజ్ లిల్లీ, ఉప విద్యాశాఖాధికారి సోమేశ్వరరావు, తోటగరువు జెడ్‌పిహెచ్ స్కూలు ప్రధానోపాధ్యాయులు జికెడి భవాని, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి కృష్ణకుమార్ పాల్గొన్నారు.

రేషన్ డిపోల్లో అన్ని సరుకులు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి -తగరపువలస : రేషన్ డిపోల ద్వారా కార్డుదారులకు కేవలం బియ్యం, పంచదార మాత్రమే గాకుండా కందిపప్పు, వంట నూనె ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని సిపిఐ భీమిలి ఏరియా సమితి సహాయ కార్యదర్శి మోర అప్పలరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధ వారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అవసరమనుకుంటే అదనంగా రేషన్ డిపోలు ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్డు దారుడు ఏ డిపోకు వెళ్లినా సరుకులు ఇచ్చేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు.

వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దే...

కొమ్మాది : మధురవాడ శివశక్తి నగర్‌లో 361 రేషన్ డిపో పరిధిలోని వృద్ధులు, వికలాంగుల ఇళ్లకు వెళ్లి రేషన్ సరుకులను డీలర్ అల్లాడ అనిత అందజేశారు. బుధవారం తెల్లవారుజామున సరుకులు పంపిణీచేశారు.

ఉత్సాహంగా వంటకాల పోటీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ అమలుపై పథకం వంట పనివారాలకు, నిర్వాహకులకు మండల విద్యా శాఖ ఆధ్వర్యాన బుధవారం స్థానిక బ్యాంక్ కాలనీలోని ప్రకృతి స్కూల్లో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వంటకాల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఎంఇఒలు 1, 2 ఎం.శివరాణి, జయప్రద, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్‌పి బాలు జయంతి

ప్రజాశక్తి-యంత్రాంగం



నివాళులర్పిస్తున్న ఎస్‌పి బాలు అసోసియేషన్ సభ్యులు

సీతమ్మధార : ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు ఎస్‌పి.బాలసుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా విశాఖ పౌర గ్రంథాలయంలో సత్య అను పాటల సంగమం పేరిట బుధవారం కొత్త సంస్థ ఆవిర్భవించింది. ఈ సందర్భంగా కోకిల ఆర్కెస్ట్రా అధినేత జెట్టి ప్రసాద్‌ను ఎస్‌పి.బాలు స్మారక పురస్కారంతో సత్కరించారు. అనంతరం ఆర్‌జె.సత్య, అనూష పాడిన పరువమా చిలిపి పరుగు, రుద్రవేణి సత్య పాడిన ఎన్నెన్నో అందాలు, నాగేశ్వరరావు, అను పాడిన ఆనందో బ్రహ్మ, మధు, సత్య పాడిన సింగారాల పైరుల్లోన, షాను, సత్య పాడిన చెమ్మ చెక్క చెమ్మ చెక్క వంటి ఎస్‌పి.బాలసుబ్రహ్మణ్యం పాటలతో ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమంలో కళా సంస్థల ప్రతినిధులు కొణతాల రాజు, గంటి మురళీ, ఫణి స్వామి, డాక్టర్ సుందర్, చెన్నా తిరుమలరావు, సన్ మూర్తి, భయ్యా శ్రీనివాస్, మహ్మద్ ఖాన్ తదితరులు హాజరై బాలసుబ్రహ్మణం చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

అనకాపల్లి : భావితరాల గాయకులకు ఎస్పీ బాలసుబ్రమణ్యం ఒక స్ఫూర్తి అని కల్యాణి అకాడమీ ఆర్ట్స్ వ్యవస్థాపకులు ఇంద్రగంటి లక్ష్మి శ్రీనివాస్ అన్నారు.బుధవారం వుడ్‌పేట కల్యాణి అకాడమీ ఆఫ్ ఆర్ట్సులో పద్మవిభూణ్ బాలసుబ్రహ్మణ్యం జయంతిని పురస్కరించుకుని ఎస్‌పిబి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, ఇంద్రగంటి లక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ 1966 డిసెంబర్ 15న శ్రీశ్రీమర్యాదరామన్న చిత్రం ద్వారా గాయకునిగా సినీ రంగప్రవేశం చేసిఐదున్నర దశాబ్దాలపాటు 50వేలకు పైగా పాటలు పాడారని, సంగీత దర్శకునిగా,డబ్బింగ్ ఆర్టిస్టుగా, నటునిగా, నిర్మాతగా తనదైన ముద్రను వేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అకాడమీ విద్యార్థులు ఆలపించిన బాలు మధురగీతాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో అకాడమి ప్రిన్సిపాల్ నడిగట్ల వెంకటలక్ష్మి, రేబాక మధుబాబు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ: కీర్తిశేషులు ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం జయంతిని దొండపర్తి విశాఖపట్నం బాలు అభిమాన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎస్‌పి బాలు అసోసియేషన్ అధ్యక్షుడు శర్మ ఆర్టికల్స్ అద్దంకి వాసు మాట్లాడుతూ ప్రభుత్వం చొరవ తీసుకుని విశాఖపట్నం కళాకారులు అందరి తరపున బీచ్ రోడ్‌లో ఎస్పీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కబడ్డీ శ్రీను, సిబిఐ ఆనంద్, ఇంటీరియల్ మధు, బిల్డర్ రవికాంత్, జివి రమణ పాల్గొన్నారు.

గుడిలోవ ఛానల్ పూడికతీత పనులు ప్రారంభం



గుడిలోవ నీటి ఛానల్ పూడికతీత పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా

ప్రజాశక్తి-ఆనందపురం : గుడిలోవ నీటి ఛానల్ పూడికతీత, కాలువల మరమ్మతు పనులను నీలకుండీలు జంక్షన్ వద్ద భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పనుల కోసం రూ.7.99 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. భీమిలి నియోజకవర్గంలో సుమారు రూ.99.95 లక్షల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వాటిలో భాగంగా గుడిలోవ నీటి ఛానల్‌కు అనుసంధానంగా ఉన్న కాలువలను పునరుద్ధరించడం ద్వారా చెరువులకు సాగునీరు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ చానల్ ద్వారా గంభీరం, ఆనందపురం, పెద్దిపాలెం తదితర గ్రామాల చెరువులకు నీరు చేరుతుందని, దీనివల్ల రైతులకు సాగునీటి లభ్యత పెరిగి పంట దిగుబడి మెరుగవతుందని తెలిపారు. పనులను త్వరగా నాణ్యతగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, శ్రీకాంత్, బిఆర్‌బి.నాయుడు, తాత్రాజు అప్పారావు, బమ్మిడి ఉమా, కర్రోతు సత్యనారాయణ, కోరాడ వైకుంఠం, రామకృష్ణ, మహంతి శివాజీ, బర్రెడ్డి చంటి, కాకర రమణ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు



రోదిస్తున్న బంధువులు

ప్రాణం తీసిన ఈత సరదా

- నదిలో మునిగి అన్నదమ్ములు మృతి

ప్రజాశక్తి-కోటవురట్ల:మండల కేంద్రంలో జానకిరాంపురం శివారు వరహానది వద్ద ఈత సరదా ఇద్దరూ అన్నదమ్ములను బలి తీసుకుంది. వివరాల్లోకి వెళితే వేసవి సెలవులు కావడంతో వరాహనది సమీపంలో జానకిరాంపురం గ్రామంలో నలుగురు విద్యార్థులు ఈత కొట్టేందుకు బుధవారం నదిలోకి దిగారు. అందులో ఇద్దరు సుర్ల దేవ(15) సుర్ల హేమంత్(13) నీటిలో మునిగి మృతి చెందారు. దేవ 9, హేమంత్ ఏడవ తరగతి చదువుతున్నారు. వీరిద్దరూ అన్న దమ్ములు కావడంతో కుటుంబంతో పాటు గ్రామంలో కూడా విషాద ఛాయలు అలముకున్నాయి, అప్పటి వరకు ఆడుతూ పాడుతూ తిరిగిన బాలురు ఒక్కసారిగా విగత జీవులుగా మారడంతో ఘటన చూసిన ప్రతి ఒకరిని కలిచివేసింది. ఈ ఘటన విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై రమేష్ ఘటన స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కారులో మంటలు

ప్రజాశక్తి - ఆరిలోవ : జాతీయరహదారిలో ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల వద్ద బుధవారం కారులో నుంచి మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గుర్తించి కారులో ప్రయాణిస్తున్న వారు హుటాహుటిన దిగిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పోలీసుల కథనం ప్రకారం... విజయనగరానికి చెందిన ఆల్తి రమేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి విజయనగరం నుంచి నగరంలోకి ఫోర్డ్ ఫిగో కారులో వస్తున్నారు. జూ పార్కు వద్దకు వచ్చే సరికి కారు ఒక్కసారిగా నెమ్మదించింది. కారును పక్కకు తీసి ఆపేసారు. ఒక్కసారిగా కారు ఇంజన్ నుంచి పొగతో కూడిన మంటలు చెలరేగాయి. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు పెద్దలు, ఇద్దరు చిన్నారులు హుటాహుటిన దిగిపోయారు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. ఎవ్వరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఆరిలోవ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జన ఔషధి కేంద్రం ప్రారంభం



జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం మండలం చందక పంచాయతీ పరిధి పందలపాక ఐటిబిపి సమీపంలో బుధవారం భారత జనఔషధీ కేంద్రాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ కేంద్రం ద్వారా ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఔషధాలను అందించడమే లక్ష్యం అన్నారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి కార్పొరేట్ మందుల దుకాణాల ఖర్చుతో పోలిస్తే, సుమారు 80 శాతం వరకు తక్కువ ధరల్లో అవసరమైన ఔషధాలు లభించనున్నాయని చెప్పారు. సుమారు 2,000 రకాల ఔషధాలు, ముఖ్యంగా బీపీ, సుగర్, వాత, కఫ సంబంధిత సమస్యలకు మందులు ఈ కేంద్రంలో లభ్యమవుతాయన్నారు. నిర్వాహకులు లక్ష్మీశ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఐటిబిపి డిఐజి పికె.జైస్వాల్, కమాండెంట్ హరిసింగ్, స్థానిక నాయకులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, కాకర్లపూడి శ్రీకాంత్, తాత్రాజ్ అప్పారావు, బిఆర్‌బి నాయుడు, బమ్మిడి ఉమా, బర్రెడ్డి మల్లికార్జున రావు, కాకర రమణ, పోతిన గోవిందరావు, కర్రోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలి

ప్రజాశక్తి-విశాఖపట్నం : పర్యావరణహితంగా, ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా మానవ జీవన విధానం ఉండాలని కృష్ణ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య ఎస్.రామకృష్ణారావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా బుధవారం విద్యా విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పర్యావరణ సంబంధిత అంశాలపై ప్రసంగించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు వస్తున్నాయని వాటిని వినియోగించడం వలన పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. వియత్నాం దేశంలో అరటి గుజ్జుతో ప్లేట్లు తయారు చేస్తున్నారని, యూరప్‌లో ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేస్తున్న విధానాలను వివరించారు. ఆహార పదార్థాలను ప్లాస్టిక్ పాత్రల్లో నిల్వ చేయడం, ప్యాకింగ్ చేయడం అనారోగ్యాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ప్రస్తుతం పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేయడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేయడం సాధ్యపడుతుందని చెప్పారు. పౌరులు సామాజిక బాధ్యతతో నడుచుకోవాలని సూచించారు. ప్రజల వైఖరి, ఆలోచనల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వస్తుందని, ఇవి సులభంగా భూమిలో కలిసిపోతుందని చెప్పారు.

రేషన్ డిపోల పర్యవేక్షణ

ప్రజాశక్తి-ఉక్కునగరం : అగనంపూడి పునరావాస కాలనీలోని కొండయ్యవలస, పెదమడక తదితర డిపోలను సహాయ పౌర సరఫరాల అధికారి టి.కృష్ణ బుధవారం సందర్శించారు. డిపో పరిధిలో ఉన్న 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ఆయన సమక్షంలో రేషన్ సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు వాహనం కోసం వేచిచూడకుండా అవకాశం ఉన్నప్పుడు సరుకులు తెచ్చుకునేలా పాత విధానాన్నే ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి 12 గంటలు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ సరుకులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఎడిసి చైర్మన్ మాట్లాడుతూ, రేషన్ డిపోల ద్వారా సరుకులు ఇవ్వడం పట్ల ప్రజలు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారని తెలిపారు. సరుకులు తీసుకెళ్లడానికి గతంలో వలె ఒక గన్ని బ్యాగ్ ఇవ్వాలని, రేషన్ డీలర్లకు కమిషన్ పెంపు, లేక ఫిక్స్‌డ్ జీతాలు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ 3 రెవెన్యూ అధికారి కె.లక్ష్మీప్రసన్నకుమారి, రేషన్ డీలర్ కె.లక్ష్మీనారాయణ, గల్లా కిరణ్, విందుల నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపూరితం.. వేసవి శిక్షణా శిబిరాలు

ప్రజాశక్తి -యంత్రాంగం

ములగాడ : ప్లాస్టిక్ వినియోగాన్ని కనీస స్థాయికి తగ్గించి, పర్యావరణాన్ని కాపాడాలని జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి అన్నారు. మల్కాపురం శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణ శిబిరంలో బుధవారం పర్యావరణ దినోత్సవంపై ఆమె మాట్లాడారు. ఒకసారి వాడి పాడేసిన ప్లాస్టిక్ వస్తువుల వినియోగం అధికం అయిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో మార్పు కోసం ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్య కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. నదీ తీరాలను శుభ్రపరచడం, ప్లాస్టిక్ ఉత్పత్తులపై అధిక పన్నులను విధించడం, పర్యావరణహితమైన ఉత్పత్తులను ప్రోత్సహించడం, పాలిథిన్ కవర్లను నిషేధించడం మొదలైన చర్యలను చేపట్టాలన్నారు. పర్యావరణ పరిరక్షణపై జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఐపిఎస్.భాగ్యలక్ష్మి, గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్ ప్రసంగించారు. అనంతరం వివిధ రకాల కాలుష్యాలు- వాటి నివారణపై చర్చ జరిగింది. చర్చలో బాలలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

గొలుగొండ:స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో వేసవి శిక్షణా శిబిరం కొనసాగుతుంది. ఇందులో భాగంగా బుధవారం విద్యార్థులచే బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్ నిర్వహించారు. అనంతరం గ్రంథాలయాధికారి రాజుబాబు గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు. రోజూ గ్రంథాలయానికి రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 12 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అనసూయాదేవి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉక్కునగరం : జివిఎంసి 88వ వార్డు పరిధి యాదవజగ్గరాజుపేట, దువ్వాడ సెక్టర్-1, ఇంద్రనగర్, మంగళపాలెం పరదేశమ్మ కాలనీ, జెఎన్ఎన్‌యుఆర్ఎమ్ కాలనీ ప్రాంతాలలో సుమారు రూ.144.51 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలుతో కలిసి మేయర్ పీలా శ్రీనివాసరావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

యాదవ జగ్గరాజుపేటలో రూ.19.95 లక్షల వ్యయంతో సిసి డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణానికి, దువ్వాడ సెక్టర్-1 లో రూ.40.62 లక్షల వ్యయంతో ఖాళీ స్థలానికి ప్రహరీ, ఇంద్రానగర్ రూ.43.98 లక్షలతో ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం మంగళపాలెంలోని పరదేశమ్మ కాలనీలో రూ.19.98 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్, జెఎన్ఎన్‌యుఆర్ఎమ్ కాలనీలో రూ.19.98 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టిందన్నారు. గాజువాకను ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సారథ్యంలో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

జెఎన్ఎన్‌యుఆర్ఎమ్ కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో కాలనీవాసులు,కార్పొరేటర్ మొల్లి ముత్యాలు మాట్లాడుతూ, కాలనీలో ప్రధానంగా తాగునీటి సమస్య ఉందని, రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా అవుతుందని, వీధిలైట్లు సరిగా లేవని, పాములు సంచరిస్తున్నాయని, బస్సు సౌకర్యం సరిగాలేదని, సుమారు తొమ్మిది వేల గృహాలు ఉన్న ఈ ప్రాంత ప్రజలకు మౌలిక వసతులతో కూడిన శ్మశాన వాటికను ఏర్పాటుచేయాలని మేయర్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై మేయర్ స్పందిస్తూ ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బిఆర్ఎస్.శేషాద్రి, కార్యనిర్వాహక ఇంజినీర్ ఎంఆర్ఎస్.అప్పారావు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

జగన్మోహన్‌రెడ్డి రాజకీయాలకు అనర్హుడు

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పల్లా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -గాజువాక : వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి రాజకీయాలకు అనర్హుడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం అన్న పేరుతో బుధవారం పార్టీ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టినా తన వికృత చర్యలపై ఆత్మ విమర్శ చేసుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో కూటమిపాలనలో ప్రజలు ప్రశాంతమైన జీవితాన్ని సాగిస్తున్నారని, చంద్రబాబు సారథ్యంలో నవ్యాంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు తీసుకుపోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పుచ్చ విజయ్‌కుమార్, నాయకులు చెరుకూరి నాగేశ్వరరావు, గోమాడ వాసు, సింగూరు అనంత్, తమరి శివప్రసాద్, పోతున వెంకటరావు, తమ్మిని విజయకుమార్ పాల్గొన్నారు.

మ్యానిఫెస్టో అమలుపై చర్చకు సిద్ధమా ? : గంటా

ఎంవిపి.కాలనీ : ఎన్నికల మ్యానిఫెస్టో హామీల అమలుపై జర్నలిస్టుల సమక్షంలో తాము చర్చకు సిద్ధమని, వైసిపి అందుకు సిద్ధమా ? అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సవాలు విసిరారు. ఎంవిపి.కాలనీలోని తన నివాసంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలను వైసిపి తప్పుదోవపట్టిస్తోందన్నారు. హామీలను అమలు చేయనందునే గత ఎన్నికల్లో జగన్ పార్టీని ప్రజలు ఓడించారన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు పి.నరసింహం, లొడగల అప్పారావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, జనసేన నాయకులు శాఖారి శ్రీనివాస్ పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న సుధాకర్

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 38వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి బెహరా వెంకటరత్నం, వార్డు వైసిపి బూత్ ప్రెసిడెంట్లు, కార్యకర్తలు బుధవారం దక్షిణ నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి సీతంరాజు సుధాకర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి సీతంరాజు సుధాకర్ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు సముచిత గౌరవం లభిస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పాలనకు మద్దతుగా అనేకమంది స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు.

పోర్లుపాలెంలో గ్రామసభ

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 95వ వార్డు పరిధి పోర్లుపాలెంలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. సభలో రైతుల నుంచి, భూములు కొనుగోలు చేసిన ఖాతాదారుల నుంచి అభిప్రాయాలను, వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ శ్రీలేఖ కొన్ని సర్వే నెంబర్లను 86లో 6, 89లో 6, 111, 12ఎ, 12బి, 21, 113, 126, 115లో 1, 2, 3, 114 చదివి వినిపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, రైల్వే భూములపై విస్తృత స్థాయిలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. రైతుల దగ్గర భూములు కొన్నామని సుమారు 100 మంది చెబితే తాము అమ్మలేదని రైతులు చెప్పారు. దీనిపై ఇరువర్గాల మధ్య కొంత సేపు వివాదం జరిగింది. అమ్మిన రియల్ ఎస్టేట్ వ్యాపారిని తీసుకురావాలని రైతులు వాదించారు. ఆ సర్వే నెంబర్లు చాలా వరకు దేవస్థానం పరిధిలో ఉన్నాయని ఆర్‌డిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆనంద్‌కుమార్, ఆర్ఐ, సచివాలయ విఆర్ఓ, స్థానిక టిడిపి నాయకుడు గల్లా వెంకటరమణ పాల్గొన్నారు.


పోర్లుపాలెం గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్‌డిఓ శ్రీలేఖ

వినియోగదారులతో మర్యాదగా మెలగాలి

ప్రజాశక్తి-సీతమ్మధార: రైతులు వినియోగదారుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని మార్కెటింగ్ డైరెక్టర్ శోభారాణి, డైరెక్టర్ అప్పారావు సూచించారు. సీతమ్మధార రైతుబజార్‌ను బుధవారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు, వినియోగదారులకు చిల్లర సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. నాణ్యమైన కూరగాయలను విక్రయించేలా ఉండాలన్నారు. అనంతరం రైతులు కాటాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ కృష్ణమూర్తి సహాయకుడు సతీష్ పాల్గొన్నారు.


రైతు బజార్‌ను పరిశీలిస్తున్న శోభారాణి

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

ప్రజాశక్తి -గాజువాక : సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) విశాఖ జిల్లా అధ్యక్షులు కోన వనజాక్షి డిమాండ్‌చేశారు. జాతీయ మహిళా సమాఖ్య 71వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గంగవరంలో బుధవారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాదైనా ప్రకటించిన సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోలేదన్నారు. వీధికొక బెల్ట్ షాపు మాత్రం కనిపిస్తున్నాయని తెలిపారు. ఎన్నికల్లో బెల్ట్ షాపులు తొలగిస్తామని చెప్పి, మద్యం దుకాణాలను పెంచేశారని ఎద్దేవాచేశారు. మహిళలకు ఉచిత బస్సు, నెలకు రూ.1500 ఇస్తామని చెప్పి నేటికీ అమలుచేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు పి.పద్మ, కొండమ్మ, ధనలక్ష్మి, దేవుడమ్మ, వెంకాయమ్మ పాల్గొన్నారు.

ప్రపంచ క్లబ్ ఫుట్ డేపై అవగాహన



అవగాహన కార్యక్రమంలో డిఎంహెచ్ఒ, ఇతర అధికారులు

ప్రజాశక్తి- అనకాపల్లి : వంకర పాదాలతో జన్మించే పిల్లలను సరియైన సమయంలో గుర్తించి వారికి అవసరమైన ఫిజియోథెరపీ, కాస్టింగ్‌లు, తినోటమి సర్జరీల ద్వారా వారిలో వున్న వైకల్యం పూర్తిగా తొలగించి నడక భవిష్యత్తు తీర్చిదిద్ది ఆనందంగా జీవించే అవకాశం కల్పించడమే ప్రపంచ క్లబ్ ఫుట్ డే ఉద్దేశ్యమని పలువురు అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో. జిల్లా బలాల సత్వర చికిత్స కేంద్రం, క్యూర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ సంయుక్త ఆధ్వర్యాన ప్రపంచ క్లబ్ ఫుట్ డే అవగాహన కల్పించారు. క్యూర్ ఇండియా ఇంటర్నేషనల్ అందించిన బ్రేసెస్ ద్వారా గడచిన ఆర్థికసంవత్సరంలో 103 మంది పిల్లలు ఉచితంగా లబ్ది పొందినట్టు ఆయా సంస్థల ప్రతినిధులు తెలిపారు డిఎంహెచ్ఒ డాక్టర్ బాలాజీ, ఎన్‌టిఆర్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, డిపిఎంఒ డాక్టక్ జె.ప్రశాంతి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.నాయక్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఆళ్ల రామచంద్రరావు, అనకాపల్లి ఆర్‌బిఎస్‌కె, డిఇఐసి, క్యూర్ ఇండియా ఇంటర్నేషనల్ సిబ్బంది, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

గంటాను కలిసిన బాబీ



భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో బాబి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండల టిడిపి అధ్యక్షులుగా నియమితులైన కర్రి వెంకటసన్యాసినాయుడు (బాబి) బుధవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. బాబి వెంట టిడిపి నాయకులు కరణం శ్రీనివాసరావు (చెక్కలన్న), దండుపాటి గంగరాజు ఉన్నారు.

అమరజీవికి ఘననివాళి



పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి : తెలుగు రాష్ట్ర అవతరణకు ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములని వాసవి వనిత రీజనల్ సెక్రటరీ పివిఎం నాగజ్యోతి, కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు బిల్లపాటి కృష్ణకుమార్ అన్నాను. నెల్లూరు జిల్లాకు 'అమజీవి పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా'గా నామకరణం చేసి 17ఏళ్లు పూర్తయిన సందర్భంగా పొట్టి శ్రీరాములు జంక్షన్ వద్ద అమరజీవి విగ్రహానికి అభిషేకం, పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు భవన్ నిర్మాణ నిర్వాహకులు పిఎంఎల్ నరసింహం, గంగుపాం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పలుచోట్ల సిపిఎం సమైక్యతా ర్యాలీలు



పరవాడలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని రావాడ పంచాయతీ శివారు గొల్లగుంట గ్రామంలో బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో పెహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ, భారతదేశ సమైక్యత, సార్వభౌమాధికారం వర్ధిల్లాలని, మతతత్వం నశించాలని, మతసామరస్యం, లౌకికతత్వాన్ని కాపాడాలని, యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకించాలని నినదిస్తూ ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ పెహల్గాం దాడి అనంతరం, దేశ సైనికులు ఎంతో ధైర్య సాహసాలతో, పాక్ ఆక్రమిత ప్రాంతంలో ఉగ్రవాద స్థావరాలను మట్టుపెట్టి వ దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. వీర సైనికులకు సెల్యూట్ చేస్తూ, యావత్ దేశమంతా, అన్ని రాజకీయ పార్టీలు, మతాల ప్రజలు, లౌకికవాదులు అండగా నిలిచారని కొనియాడారు. భారత్. పాక్ యుద్ధాన్ని మధ్యవర్తిత్వంతో ఆపామనిఅమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పడాన్ని ఖండించారు. దేశఅంతర్గత వ్యవహారాల్లోకి ఇతరుల జోక్యం సరికాదని, దీనిపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి, సమాధానం చెప్పాలన్నారు. పెహల్గాం ఘటన అనంతరం, దేశంలో మతతత్వ గొడవలు, రెచ్చగొట్టే కొన్ని శక్తులు చేస్తున్న విష ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం అరికట్టే చర్యలు చేపట్టకపోవడం దారుణం అన్నారు. పెహల్గామ్ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు చనిపోయారా, లేదా బతికే ఉన్నారా కేంద్రం స్పష్టం చేయాలన్నారు. కార్యక్రమంలో గని శెట్టి సత్యనారాయణ, షకీలా, మునిసా, ఆలీ పాల్గొన్నారు.

తగరపువలస : మత సామరస్యం, దేశ సమగ్రత పరిరక్షణ కోరుతూ సిపిఎం భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యాన బుధవారం స్థానికంగా సమైక్యతా యాత్ర ర్యాలీ నిర్వహించారు. చిట్టివలస సిఐటియు కార్యాలయం నుంచి జ్యూట్ కార్మికవాడ, జంక్షన్ మీదుగా వై జంక్షన్‌కు ర్యాలీ చేరుకుంది. ఈ కార్యక్రమంలో పార్టీ జోన్ కార్యదర్శి ఆర్‌ఎస్‌ఎన్.మూర్తి, నాయకులు ఎస్.అప్పలనాయుడు, పంపాన సూర్యనారాయణ, డి.బాబాజీ, ఎం.ఈశ్వరరావు, పల్లా పెంటరాజు, ముఠా, ఆటో కార్మికులు పాల్గొన్నారు



తగరపువలసలో నిర్వహిస్తున్న సమైక్యతా ర్యాలీ

నిర్దేశిత గడువులోగా ప్రజా సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రభుత్వ సేవలను ప్రజలకు నిర్దేశిత గడువులోగా అందించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో పిజిఆర్‌ఎస్ అర్జీలు, మ్యుటేషన్లు, రేషను సరుకులు పంపిణీ, ఎపి సేవా సర్వీసులు, నీటితీరువా వసూళ్లు, ఇంటిస్థల ధరఖాస్తులు పరిశీలన, బాణాసంచా తయారీ యూనిట్ల తనిఖీ తదితర అంశాలపై రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ, పిజిఆర్‌ఎస్ అర్జీలపై చర్యానివేదికలను నిర్దేశితగడువులోగా అర్జీదారులకు కాపీ అందించాలన్నారు. బాణాసంచా తయారీ యూనిట్లను తనిఖీ చేసి, నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు చేపట్టాలన్నారు.. రేషను షాపుల ద్వారా సరుకుల పంపిణీ సక్రమంగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. వికలాంగులు, వృద్ధులకు డీలర్లు ద్వారా ఇంటి వద్దకే సరుకులు అందించాలన్నారు. నీటి తీరువా వసూళ్లు జూలై నాటికి పూర్తిచేయాలని, ఎపి. సేవా సర్వీసులు, మ్యుటేషన్లు, సర్వే పెండింగు పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. సమావేశంలో డిఆర్ఒ వై.సత్యనారాయణరావు, ఆర్‌డిఒలు వివి. రమణ, షేక్ ఆయిషా, డిఎస్ఒ కెఎల్ఎన్.మూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు

మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని నల్లరేగులపాలెం పంచాయతీ శివారు ద్వారకానగర్ టిడిపి నీటి సంఘం అధ్యక్షులు కాయితి రమణ కుమార్తె తేజోమయి గత నెలలో అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పెందుర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గండిబాబ్జి బధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ మండల నేతలతోపాటు మాజీ సర్పంచులు దాసరి వెంకటరమణ, బొబ్బర కన్నారావు, కుచ్చర్లపాటి కృష్ణంరాజు, దాడి కన్నంనాయుడు, వడిశల రమేష్, బర్ల రమణ, సబ్బవరపు నాగేంద్ర, బలిరెడ్డి అప్పారావు, లెక్కల అప్పలనాయుడు, కర్రి బంగారు నాయుడు గొలగాన ఆప్పారావు ,కొరుపోలు గోవింద ఉన్నారు.



మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న గండి బాబ్జి

టిడిపి కార్యాలయానికి స్థల పరిశీలన

సబ్బవరం : మండలంలోని ఇరువాడ పంచాయతీ జిఎస్ కన్వెన్షన్ పక్కన సబ్బవరం మండల టిడిపి కార్యాలయం ఏర్పాటుకు విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జి స్థలపరిశీలన చేశారు. పరిశీలించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ పార్టీ కార్యకలాపాల నిర్వహణకు ఒక కార్యాలయం అవసరం కావడంతో స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి భరణి కాన బాబురావు, మండల పార్టీ అధ్యక్షులు గండి ముత్యాలనాయుడు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు బోండా సత్యారావు, తెలుగు యువత అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పిబీవీఎస్ఎన్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి కోరాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు కృషి



శిక్షణార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న పీలా గోవింద, శివశంకర్

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లిలో ఎంపి సిఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సహకారంతో స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామనిరాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఎంఎస్ఎంఇ కార్పొరేషన్ చైర్మన్ శివశంకర్ అన్నారు.బుధవారం గౌరీ గ్రంథాలయంలో జన శిక్షణా సంస్థ, అనుదీప్ శిక్షణ సంస్థల ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై మహిళలతో సదస్సు నిర్వహించారు. అనంతరం గౌరీ గ్రంథాలయం సంస్థలో టైలరింగ్, బ్యూటిషిన్, కంప్యూటర్‌లో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికేట్లు అందజేశారు. వీరిని నిర్వాహకులు సత్కరించారు.కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకట రమణ, త్రినాధరావు పాల్గొన్నారు.

ఉపాధి అక్రమాలపై చర్యలు చేపట్టండి



జనవాణిలో సమస్యలు వింటున్న ఎమ్మెల్యే సుందరపు

ప్రజాశక్తి-రాంబిల్లి :ఉపాధి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠినచర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సూచించారు. బుధవారం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం అమలుపై చర్చలో దొంగమస్తర్లు వేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తేగా, సుందరపు స్పందించారు. ఉపాధి అక్రమాలను ఉపేక్షించేది లేదని, దీనిపై తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పార్టీలకు అతీతంగా అధికారులు పనిచేయాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా కృషి చేయాలని సూచించారు. పిఎం సూర్యఘర్ యోజన పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రాయితీతో సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి



డిటికి వినతిపత్రం ఇస్తున్న కౌలురైతులు

ప్రజాశక్తి- మునగపాక: కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి ఆదుకోవాలని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ బ్రహ్మాజీ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద కౌలు రైతులతో ధర్నా నిర్వహించి ,డిటి శేషు కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ మండలంలో 70 శాతం కౌలురైతులు వ్యవసాయం చేస్తున్నారని, అయితే గత ప్రభుత్వం పెట్టిన నిబంధనల కొర్రీలతో వీరికి చాలామందికి గుర్తింపు కార్డులు లేవన్నారు దీంతో బ్యాంకుల ద్వారా పంటరుణాలను, ఇతర ప్రభుత్వ రాయితీలను పొందలేని స్థితిలో వీరంతా అధిక వడ్డీలకు ప్రయివేటు అప్పులు చేసి,సాగు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కౌలురైతులకు గుర్తింపు కార్డులు, పెట్టుబడి సాయం అందిస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో కౌలు రైతులు వేగి శివ, సూరప్పారావు పొలమరశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు.

కలప రవాణా అనుమతులపై వివరాలివ్వండి


అటవీ అధికారులకు దరఖాస్తు ఇస్తున్న ఆర్‌టిఐ కార్యకర్త వెంకటరావు

ప్రజాశక్తి - యలమంచిలి : కొంత మంది ముఠాగా ఏర్పడి ఫారెస్టు అధికార్ల అండదండలతో అటవీ, రైత్వారీ భూమిల్లోని కలప అక్రమ వ్యాపారం గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్నారని సమాచార హక్కుచట్టం కార్యకర్త వేగి వెంకట్రావు వాపోయారు. బుధవారం యలమంచిలి ఫారెస్టు డివిజనల్ కార్యాలయానికి వెళ్లి కలప అక్రమ తరలింపుపై వివరాలు అందజేసి, వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు. డివిజన్ పరిధిలో ఎవరెవరికి కలప కటింగ్, రవాణాకు అనుమతులిచ్చారో వివరాలు ఇవ్వాలని దరఖాస్తు అందజేశారు. అటవీ డివిజన్‌స్థాయి అధికారులు గురువారం నక్కపల్లిలోజరిగే అటవీ మహోత్సవం పనుల్లో ఉన్న నేపథ్యంలో కిందిస్థాయి ఉద్యోగులకు వినతిపత్రం అందజేశారు. నక్కపల్లిలో కార్యక్రమం ముగిసిన తర్వాత కలప అక్రమ రవాణాపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

తోడపెద్దు ఉత్సవానికి ముహూర్తపు రాట

ప్రజాశక్తి-అనకాపల్లి : పట్టణంలోని గవరపాలెం చిన రామా దేవాలయం సూరిశెట్టి వారి తాడిపెద్దు అచ్చు వేడుకను ఈనెల6,7 తేదీల్లో నిర్వహించనున్నారు. బుధవారం విల్లూరి అక్కయ్య గారి వీధి సింహాద్రి అప్పన్న చావడిలో చిన రామదేవాలయం నిర్మాణ కమిటీ చైర్మన్ విల్లూరి పైడారావు, వాణి దంపతులు రాటముహూర్తం చేశారు.

6,7తేదీల్లో జిల్లాలోని 30 తాడు పెద్దులతో ఊరేగింపు, లీడర్ అధినేత వివి రమణమూర్తి ఆధ్వర్యంలో 10వేలమందికి అన్నసమారాధన ఉంటుందని నిర్వాహకులు పిల్లా లక్ష్మణరావు తెలిపారు. దేవాలయం ధర్మకర్త విల్లూరి మహాలక్ష్మి నాయుడు, ఎల్లయ్య, శంకరరావు, క్రిరాజు, అరవింద గోపాల్, శివ, శేఖర్, మహేష్ పాల్గొన్నారు.

నేడు పైడితల్లమ్మ ఆలయ ప్రతిష్ట

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలోని ముషిడిపల్లి గౌరీకాలనీలో నూతనంగా నిర్మించిన పైడితల్లమ్మ ఆలయం, విగ్రహ ప్రతిష్ట గురువారం ఉదయం 8:35గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఉంటుందన్నారు. ఆలయ ప్రతిష్ట సందర్భంగా రెండురోజులపాటు వేడుక నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేకపూజలు, మహిళల కోలాటాలు ఏర్పాటు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు.

వరి విత్తనాలు సిద్ధం

ప్రజాశక్తి - దేవరాపల్లి : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు పంపిణీకి వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి ఎల్‌వై. కాంతమ్మ తెలిపారు. ఈ మేరకు మండలంలోని 20రైతు భరోసా కేంద్రాలకుగాను, 15 కేంద్రాలకు వరివిత్తనాలు చేరాయని, మిగిలిన కేంద్రాలకు ఒకటి రెండు రోజుల్లో వస్తాయన్నారు. ఏడాది మండలంలోని రైతులకు 1513.80 క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరమని గుర్తించి ఇండెంట్ పెట్టామన్నారు. కిలో రూ.10 రాయితీపై అన్ని విత్తనాలను త్వరలో ఆర్‌బికెల ద్వారా రైతులకు అందజేస్తామని ఎఒ కాంతమ్మ తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆదాయం, ఆరోగ్యం

ప్రజాశక్తి -అనకాపల్లి : ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంట దిగుబడులతోపాటు మంచి ఆదాయంసమకూరుతుందని వ్యవసాయ అధికారులు అన్నారు. తుమ్మపాల వెంకటేశ్వర కళ్యాణమండపంలో ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సెర్ప్ ఆధ్వర్యంలో రైతులకు మూడురోజుల శిక్షణ బుధవారం ప్రారంభమైంది. మొదటి రోజు శిక్షణలో ఐసిసి విజయ్‌కుమార్ ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలు వివరించారు. ఆర్‌వైఎస్ఎస్ సిఇఒ రామారావు, వ్యవసాయ శాఖ జెడి మోహనరావు, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి ప్రభాకరరావు, రాజశేఖర్, ప్రకృతి వ్యవసాయం జిల్లా అధికారి లచ్చన్న, జిల్లా నుండి గ్రామస్థాయి క్యాడర్స్ పాల్గొన్నారు. రైతులకు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై వివరించారు

కొండెంపూడిలో కరెంట్ కష్టాలు!

- తరచూ అంతరాయంతో ప్రజల అవస్థలు
- ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులకు పట్టడం లేదని ఆవేదన

ప్రజాశక్తి బుచ్చయ్యపేట : మండలంలోని కొండెంపూడిలో పంచాయతీలో కొద్దిపాటి గాలివీచినా, ఏమాత్రం వర్షం కురిసినా విద్యుత్‌కు అంతరాయం కలుగుతోందని ప్రజలు వాపోతున్నారు. నాలుగైదు నెలలుగా ఇదే పరిస్థితి ఉందని, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. కొండంపూడి పంచాయతీ పాత కొండెంపూడి, కొత్త కొండెంపూడి, అయ్యారకలపాలెం , కొల్లిమల్లపాలెం నాలుగు గ్రామాలకు పోలేపల్లి సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అవుతుంది. నాలుగైదు నెలలుగా విద్యుత్ సరఫరా తరచూ నిలిచిపోతుండడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. అసలే ఎండాకాలం, ఆపై ఉక్కపోతలతో ప్రజలంతా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన తరువాత ఒక్కొక్కసారి రోజంతా ఉండని పరిస్థితి ఉందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


కొండెంపూడిలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్

చెప్పినా పట్టించుకోవడం లేదు


విద్యుత్ సరఫరాలో అంతరాయంతో చాలాకాలంగా ఇబ్బందులు పడుతున్నాం. ఆ శాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవటం లేదు.

ఎ. ఉమామహేశ్వరరావు, పాత కొన్నెంపూడి

ఎన్నాళ్లీ పరిస్థితి


కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎంతసేపు ఉంటుందో తెలియని పరిస్థితి. వేసవిలో కరెంట్ లేకపోవడంతో ఉక్కపోతతో పిల్లలు, వృద్ధులు అవస్థలు పడుతున్నారు. ఈ పరిస్థితి ఎన్నాళ్లో అర్థం కావడం లేదు

- దొండా శ్రీను,

60 మందికి ఉచిత కంటి పరీక్షలు


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి-అనకాపల్లి :స్థానిక సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జార్జి క్లబ్ ఆవరణలో నెలవారి సమావేశాలలో భాగంగా బుధవారం విశాఖపట్నం మాక్స్‌విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహించారు. జూనియర్ డాక్టర్ బేదవతి, అయ్యప్ప, వెంకట్ పాల్గొని, 60 మంది సీనియర్ సిటిజన్స్ కంటిపరీక్షలు చేయించుకున్నారు. కేటరాక్ట్ సర్జరీ, లాజరు సర్జరీ,రెటీనా, గ్లాకోమా సర్జరీ పీడియాట్రిక్స్ ఐ కేర్ వంటి వైద్య సేవలు అందించనున్నారు. పదిమందిని కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేశారు.

ఎన్‌టిఆర్ ఆరోగ్యభరోసా, ఇహెచ్ఎస్, ఆరోగ్యభద్రత, ప్రయివేటు బీమా ఉన్నవారందరికీ ఉచితంగా కంటి పరీక్షలతోపాటు ఆపరేషన్లు చేస్తామని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. అనంతరం జూన్ మాసంలో జన్మించిన 30 మంది సీనియర్ సిటిజన్ల చేత కేక్ కట్ చేయించి, పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులుగౌరీపతి మాస్టారు, కార్యదర్శి సుబ్బారావు, ఉపాధ్యక్షులు డాక్టర్ ఎంబిబి స్వామి, కోశాధికారి విల్లూరి సత్యనారాయణ, బుద్ధ వీరు నాయుడు, మల్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సందడిగా కూటమి ఏడాది పాలన సంబరాలు


పెందుర్తిలో భోగి మంట వెలిగిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల

ప్రజాశక్తి- మునగపాక: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా స్థానిక నందీశ్వర కళా ప్రాంగణం ఆవరణలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మహిళల ముగ్గుల పోటీలు నిర్వహించారు. తప్పెటగుల్లు, బాణాసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం, దొడ్డి శ్రీనివాసరావు, దాడి ముసలినాయుడు, బొధ సూర్యనారాయణ, కే చంద్రమోహన్, ఏవి సత్యనారాయణ, ఎం ఆనంద్, ఎల్లపు సంతోష్ కుమార్, పల్లి నర్సింగరావు, సూరిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు.

సబ్బవరం : కూటమి సుపరిపాలన ఏడాది పూర్తయిన సందర్భంగా మండలం కేంద్రంలో సాయినగర్ కాలనీ యాభై అడుగుల రోడ్డులో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ఆదేశాలతో సంక్రాంతిని తలపించేలా సంబరాలు చేసుకున్నారు. చెరుకు గడలతో స్వాగతం ద్వారాలు, భోగి మంటలు, తప్పెటగుళ్ళు, కోలాటాలు, గంగిరెద్దుల, హరిదాసు సంక్రాంతి పిండివంటలతో పాటు సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా రంగవల్లిక పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు సోదరుడు వెంకటేశ్వరరావు పాల్గొని రంగవల్లుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎన్టీఆర్ జంక్షన్లో బాణా సంచాలను కాల్చారు.కార్యక్రమంలో కూటమి నేతలు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ, కర్రి కనకరాజు, భూపతి అప్పారావు, గండి దుర్గాప్రసాద్, బంతికోళ్ల పద్మ,పాల్గొన్నారు.

సీతమ్మధార : సీతంపేటలోని జనసేన కార్యాలయంలో 27వ వార్డు జనసేన అధ్యక్షులు గుండు సురేష్‌బాబు (చంటి) ఆధ్వర్యాన 50 మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం కూటమి పాలనకు ఏడాదైన సందర్భంగా జనసేన నగర పార్టీ కార్యాలయంలో మీటాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జనసేన సౌత్ ఇంచార్జి శివప్రసాద్‌రెడ్డి, నాయకులు మద్రివేముల శ్రీనివాసరావు, నారా నాగేశ్వరావు పాల్గొన్నారు,

పెందుర్తి : ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యాన మండలంలోని పెదగాడి గ్రామంలో కూటమి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. వందలాది మంది మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. భోగి మంటలు వేసి వేడుకలు జరుపుకున్నారు. సాయంత్రం సుజాతనగర్ జనసేన కార్యాలయం వద్ద దీపాలు వెలిగించి పండుగ చేసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.


నర్సీపట్నంటౌన్: జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు నర్సీపట్నంలో బుధవారం సుపరిపాలనకు ఏడాది పండుగ చేసుకుందాం అనే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలో వార్డు జనసేన పార్టీ ఇన్చార్జ్ పంచాడ హరినాథ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, గొలుగొండ మండల అధ్యక్షులు గండం దొరబాబు పాల్గొన్నారు.

అనకాపల్లిలో ప్రత్యేక పూజలు

అనకాపల్లి రూరల్ : కూటమి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా భోగలింగేశ్వర దేవస్థానంలో ప్రధాని మోదీ, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పేరుతో లయ కమిటీ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ ధర్మకర్తలతో పూజలు చేశారు కార్యక్రమంలో దూలం సత్యవతి , రాపేటి సంతోష్ కుమార్ , మల్ల సూరిబాబు, పెంటకోట గణేష్ కుమార్, యలమంచిలి బంగారు రాజు, కొ్ర హరగోపాల్ పాల్గొన్నారు.

రాష్ట్ర రాజకీయాల్లో మరిచిపోలేని రోజు

మునగపాక: రాష్ట్ర రాజకీయాలలో జూన్ 4వ తేదీ చరిత్ర మరిచిపోని రోజని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది సంబరాలలో భాగంగా బుధవారం టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, అరాచక జగన్ పాలనకు విపక్ష హోదాకు అవకాశం లేకుండా చరమగీతం పాడిన రాష్ట్ర ప్రజలు, రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతతో కూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజార్టీనిచ్చారని, ప్రజల నమ్మకాలను నిజం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా తెలుగు మహిళ ఆడారి మంజు, పార్టీ మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, కడియం అనురాధ, ఆడారి జానకి, దాడి శివ, శ్రీరామమూర్తి, ఇల్లూరి నరసింహారావు, మహేష్, పరదేశి రావు, దాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


మునగపాకలో సమావేశంలో మాట్లాడుతున్న సాయి కృష్ణ


వడ్డాదిలో విజేతలకు బహుమతులిస్తున్న కూటమి నేతలు

వడ్డాది : కుటుంబానికి వెన్నుపోటు పొడిచిన జగన్మోహనరెడ్డికి తెలుగుదేశం పార్టీ గురించి మాట్లాడే అర్హత లేదని రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు అన్నారు వడ్డాదిలో కూటమి పాలన ఏడాది పూర్తవుతున్న సందర్భంగా చోడవరం జనసేన ఇన్‌ఛార్జి పివిఎస్ఎన్ రాజు అధ్యక్షతన నిర్వహించిన మాట్లాడుతూ, వెన్నుపోటుకు గొడ్డలి వేటుకు పేటెంట్ జగన్ రెడ్డే అని ఆరోపించారు.. కూటమినేతలు సిరిపురం రమేష్, అడపా నరసింహమూర్తి, దాడి సూర్య నాగేశ్వర రావు, దొండా నరేష్, దొండా సాయి, ఎడ్ల రామ్మూర్తి, గూనూరు మూలు నాయుడు, కే వెంకట్రావు,దూది రాజేష్ పాల్గొన్నారు.

చోడవరం : ఎన్నికల హామీలన్నీ దశలవారీగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే కొన్ని అమలయ్యాయని, మిగతావి కార్యరూపం దాలుస్తాయన్నారు. వైసిపి పాలనలో అతలాకుతలమైన రాష్ట్రాన్ని పురోభివృద్ధి దిశగా తీసుకెళ్లే సవాల్‌ను కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు బొడ్డేడ నాగ గంగాధర్, మాజీ జెడ్పిటిసి కనిశెట్టి సన్యాసిరావు, టౌన్ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న సిపిఎం నేతలు

వైసిపి ఆధ్వర్యాన 'వెన్నుపోటు' నిరసనలు



నర్సీపట్నంలో ర్యాలీ చేపడుతున్న నాయకులు

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్:మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి వైకాపా కార్యకర్తలు, నాయకులు పోటెత్తారు.మాజీ ఎమ్మెల్యే గణేష్ ఆధ్వర్యాన స్థానిక సిబిఎం కాంపౌండ్ నుంచి ఆర్డిఒ ఆఫీస్ మీదుగా నర్సీపట్నం బస్టాండ్ వరకు ర్యాలీ సాగింది. మాజీ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టిందని, సంవత్సరం కాలం పూర్తవుతున్నప్పటికీ నేటికీ ప్రజలకు ఒక్క పథకాన్ని కూడా అందించ లేదని విమర్శించారు. నాయకులు చింతకాయల సన్యాసి పాత్రుడు, రుత్తల ఎర్రపాత్రుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, మున్సిపల్ చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి, గొలుగొండ జడ్పిటిసి గిరిబాబు, మాకవరపాలెం ఎంపిపి రుత్తల సర్వం, మండల పార్టీ అధ్యక్షుడు వాసు, నర్సీపట్నం మండల పార్టీ అధ్యక్షుడు చినబాబు, ఎంపిపి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల:కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పేర్కొన్నారు. మాడుగుల పురవీధుల్లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ముత్యాల నాయుడు మాట్లాడుతూ, రైతులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తీవ్ర అన్యాయం చేసిందని, ప్రజలు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు ఈ కార్యక్రమంలో కె.కోటపాడు జడ్పిటిసి. ఈర్లె అనురాధ, మండల పరిషత్ అధ్యక్షులు తాళపరెడ్డి వెంకటరాజారాం, మాజీ ఎంపిపి పెదబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాసరావు, పొలిమేర విజయలక్ష్మి, జడ్పిటిసి కిముడు రమణమ్మ, సర్పంచ్ . యడ్ల కళావతి పాల్గొన్నారు.

చోడవరం : పట్టణంలో వైసిపి శ్రేణులు వెన్నుపోటు దినం ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, జెడ్పిటిసి దొండా రాంబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఏడువాక సత్యారావు, వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పుల్లేటివెంకటేష్, నాయకులు దేవరపల్లి సత్య, ఒరుగంటి నెహ్రూ వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

కె.కోటపాడు:: రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయకుండా మోసగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనకు నిరసనగా మండలం నుండి వందలాది ద్విచక్ర వాహనాలతో కేంద్రం మాడుగులలో జరిగే నిరసనకు తరలి వెళ్లారు. ఎంపిపి రెడ్డి జగన్మోహన్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ పాల్గొన్నారు.

యలమంచిలి : కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ఇచ్చిన హామీలేవీ అమలు చేయకుండా కాలయాపన చేస్తూ మోసగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే యువి.రమణమూర్తిరాజు ధ్వజమెత్తారు.పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు ఎలమంచిలిలో నియోజకవర్గస్థాయి వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ చేపట్టారు. తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొద్దపు ఎర్రయ్యదొర, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపు గుప్తా, కౌన్సిలర్ దూది నరసింగరావు, నెట్టెం సత్యనారాయణ పాల్గొన్నారు.

పెందుర్తి : ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుచేసే విధంగా కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని అన్నం రెడ్డి అదీప్ రాజ్ స్పష్టం చేశారు. వైసిపి చేపట్టిన వెన్నుపోటు దినం సందర్భంగా రాంపురం నుంచి పెందుర్తి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ ఆనంద్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో భగవాన్ జయరాం, ఎంపిపి మదుపద నాగమణి, అంజి, ఉప్పిలి దేవి కనకరాజు, పాల్గొన్నారు

మధురవాడ : భీమిలిలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి జివిఎంసి 5,7వ వార్డుల నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీతో తరలి వెళ్లారు. ఈ ర్యాలీని పోతిన హనుమంతరావు, పోతిన శ్రీనివాసరావు, జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, వంకాయల మారుతీప్రసాద్, పిళ్లా సూరిబాబు పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభం మండలం నుంచి సుమారు 1000 మంది బైక్ ర్యాలీతో భీమిలి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాంబాబు, జడ్‌పిటిసి గిరిబాబు పాల్గొన్నారు.

భీమునిపట్నం : కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ భీమిలిలో బుధవారం "వెన్నుపోటు దినం" పేరిట భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక జమ్మి చెరువు వద్ద ప్రారంభమైన ర్యాలీ సెయింట్ ఆన్స్ పాఠశాల, గంటస్తంభం మీదుగా ఎగువ పేట సామాజిక వేదిక



ఆరిలోవలో తరలి వెళ్తున్న నాయకులు



విశాఖలో నిరసన చేపడుతున్న నాయకులు

వద్దకు చేరింది. అనంతరం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయ పాలనా విభాగం అధికారి మనోరంజనికి వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఉక్కునగరం : గాజువాకలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి జివిఎంసి 87 వార్డు పరిధి కణితి గాంధీ బొమ్మ సెంటర్ నుంచి భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, ఇల్లపు రాము, దుగ్గపు దానప్పలు, పాల్గొన్నారు.

గాజువాక : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య డిమాండ్ చేశారు. గాజువాక తహశీల్దార్ కార్యాలయం ఎదుట వెన్నుపోటు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో బోండా గోవిందరాజులు, శ్రీను, విజయకుమార్ పాల్గొన్నారు.

ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు వైసిపి నాయకులు సత్యల సాగరిక వెంకట్ ఆధ్వర్యాన ఆరిలోవ కాలనీ చివరి బస్టాపు నుంచి ఆటోలు, బైక్‌లతో భారీ ర్యాలీగా బయలు దేరి వెళ్ళారు. ముందుగా ఆరిలోవ కాలనీలో ఉన్న వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గూడపాటి విక్టర్, శిరీషా, ఇజ్జాడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : అమరావతి భ్రమలో చంద్రబాబు నాయుడు మిగతా ప్రాంతాలకు అన్యాయం చేస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు కెకె.రాజు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి చంద్రబాబు చేసిన మోసాలు, అరాచకాలు, అన్యాయాలపై కెకె.రాజు, పార్టీ దక్షిణ, తూర్పు నియోజకవర్గాల సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు జంక్షన్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు వెన్నుపోటు దినం నిరసన చేపట్టాయి. కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీ వాత్సవ్, కోలా గురువులు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, జగన్నాథం పాల్గొన్నారు.

దుర్గాప్రసాద్‌కు సిపిఎం నేతల సత్కారం

ప్రజాశక్తి -గొలుగొండ:మండలంలోని పాత మల్లంపేట పంచాయతీ ఎన్.గదబపాలెం గ్రామానికి చెందిన చీమల దుర్గాప్రసాద్ నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం ఆఖరి సంవత్సరంలో యూనివర్సిటీ మెదటి ర్యాంక్ సాధించారు. ఈ మేరకు సిపిఎం గ్రామ శాఖ దుర్గాప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ, దుర్గాప్రసాద్ పట్టుదలతో చదివి యూనివర్సిటీ ర్యాంక్ సాధించి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారన్నారు. దుర్గా ప్రసాద్ తన లక్ష్యం దిశగా ఉన్నత చదువులలో రాణించాలని ఆకాంక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గొర్లి శివ, చీమల రాము, లక్ష్మణరావు, రాము, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సర్వే చేపడుతున్న ప్రత్యేక ఉపాధ్యాయులు

సమగ్ర శిక్ష ఆధ్వర్యాన..

విభిన్న ప్రతిభావంతుల గుర్తింపు సర్వే

ప్రజాశక్తి- కొత్తకోట:సమగ్ర శిక్ష ఆధ్వర్యాన రావికమతం మండలంలోని కొత్తకోట గ్రామంలో విభిన్న ప్రతిభావంతుల గుర్తింపు సర్వేను చేపట్టారు. సచివాలయం, అంగన్వాడీ కేంద్రాల్లో విభిన్న ప్రతిభావంతుల గుర్తింపు సర్వేలో కొత్తగా నలుగురు విద్యార్థులను గుర్తించడం జరిగిందని మేడివాడ స్కూల్ అసిస్టెంట్, ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రావికమతం మండలంలో 2024 - 2025 విద్యా సంవత్సరంలో 128 మంది విభిన్న ప్రతిభావంతులను గుర్తించడం జరిగిందని, ఇప్పుడు కొత్తగా ఇప్పటివరకు ఈ విద్యా సంవత్సరంలో 12 మంది విభిన్న ప్రతిభావంతుల విద్యార్థుల్ని గుర్తించడం జరిగిందన్నారు. వీరిని గుర్తించి పాఠశాలలో చేర్పించడం ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సేవలు, సదుపాయాల్ని అందించడమే కాకుండా వారికి అవసరమైన ఉపకరణాలను కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు.



గిరిజనులతో మాట్లాడుతున్న చైర్మన్ తాతయ్య బాబు

జీలుగులోవలో తాతయ్యబాబు పర్యటన

ప్రజాశక్తి-కొత్తకోట:రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ జీలుగులోవ గ్రామాన్ని బుధవారం రాష్ట్ర హౌసింగ్ కార్పరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు సందర్శించారు. ఈ గ్రామానికి ఆయన కాలినడకన చేసుకున్నారు. ఈ సందర్భంగా గిరిజనులతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యుత్ సౌకర్యం కల్పడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేసారు. గిరిజన ప్రాంతానికి, రోడ్లు సౌకర్యం, తాగునీరు కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకువెళ్ళి త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రావికమతం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు రాజాన కొండనాయుడు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బద్రి చినబ్బాయి పాల్గొన్నారు.

మోదకొండమ్మ జాతర విజయవంతంపై కృతజ్ఞతలు

ఆలయ కమిటీ చైర్మన్ అప్పలరాజు



ప్రజాశక్తి-మాడుగుల: మాడుగుల మోద కొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతానికి కృషిచేసిన స్థానిక శాసనసభ్యుడు బండారు సత్యనారాయణమూర్తికి మోద కొండమ్మ ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆలయ కమిటీ చైర్మన్ (వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్) పుప్పాల అప్పలరాజు పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మోదకొండమ్మ అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా జరిగే విధంగా స్థానిక శాసనసభ్యుడు బండారు సత్యనారాయణమూర్తి ప్రత్యేక చొరవ చూపించి, విజయవంతం అయ్యేలా చేశారన్నారు. ఈ ఉత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరుగకుండా ముందుగా అధికారులతో సమీక్ష సమావేశాన్ని కూడా నిర్వహించారన్నారు. అనంతరం జాతర ఉత్సవం ముగిసేంత వరకు కూడా ఆయన ఇక్కడ ఏర్పాట్ల గురించి అధికారులను ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ, అమ్మవారి జాతర ఉత్సవం చల్లని వాతావరణంలో జరిగే విధంగా చర్యలు చేపట్టారన్నారు. భక్తులకు అసౌకర్యం జరగకుండా విశాఖ డైరీ నుంచి తాగునీరు అందించిన ఆడారి ఆనందబాబుతో పాటు గ్రామంలో ఉచిత చలివేంద్రాలు, ప్రసాదం పంపిణీ, భోజన ఏర్పాట్లు చేసిన వారందరితో పాటు, పండగ నిర్వహణలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసిన పోలీసు సిబ్బందికి, అన్ని శాఖల అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.అమ్మవారి ఆలయ అభివృద్ధికి 50 లక్షలు సొంత నిధులు మంజూరు చేసిన ఎంపీ సీఎం రమేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు.



యోగా చేస్తున్న అంగన్‌వాడీలు

యోగాతో ఆరోగ్యం

ప్రజాశక్తి -కోటవరట్ల:ప్రతి ఒక్కరూ యోగాను ప్రతినిత్యం ధనచర్యలో భాగంగా చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కనకదుర్గ తెలిపారు. బుధవారం ఆమె అంగన్వాడి టీచర్లతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద యోగా శిక్షణ తరగతులలో భాగంగా పలు ఆసనాలు వేశారు. నిత్యం యోగా చేసినట్లయితే అనేక రోగాలను నియంత్రించవచ్చునని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.


స్పెషల్ డిఎస్సిపై టిఎసిలో తీర్మానం చేయాలి

ప్రజాశక్తి -పాడేరు:రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2025 మెగా డీఎస్సీ నుండి 5వ షెడ్యూల్ ప్రాంత టీచర్ పోస్టులను మినహాయించాలని, ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ ద్వారా స్థానిక ఆదివాసీలతో భర్తీ చేసేందుకు టీఏసిలో తీర్మానం చేయించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి డీఎస్సీ సాధన కమిటీ బహిరంగ లేఖను రాసి ప్రకటించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్సీ సాధన కమిటీ నాయకులు అప్పలనర్స, ఆర్ జగన్మోహన్‌రావు, చీకటి నాగేశ్వరరావు, కూడా రాధాకృష్ణ, వంతల నాగేశ్వరరావు, జి భానుచంద్రావు వంతల దాస్ మాట్లాడుతూ, ఆదివాసీలకు 100శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్లను చట్టబద్ధత చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చినప్పటికీ, మొత్తం 5వ షెడ్యూల్డ్ ఏరియా (విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు, పశ్చిమ గోదావరి) లో 2025 ఏప్రిల్ 20న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీలో పరిమిత పోస్టులు కేటాయించడం వల్ల గిరిజన యువత, ఉపాధ్యాయులలో అశాంతిని కలిగిస్తోందన్నారు. ఐదవ షెడ్యూల్లోని గిరిజన ప్రయోజనాలకు ప్రాధాన్యత నిస్తూ షెడ్యూల్డ్ ప్రాంతాలలో చట్టాల అమలును నిర్దేశించడానికి గవర్నర్కు పూర్తి విచక్షణాధికారం కల్పిస్తుందన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



- ఉమ్మడి విశాఖలో నానాటికీ పెరుగుతున్న కాలుష్యం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న మేధావులు
- నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం



ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :పర్యావరణ పరిరక్షణ తక్షణ కర్తవ్యంగా ప్రతి ఒక్కరు భావించవలసిన అవసరం కలుగుతోంది. పర్యావరణానికి హాని కలిగించే అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అవగాహన లోపం, నిర్లక్ష్యం ఇందుకు కారణాలుగా చెప్పవచ్చు. మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే విశాఖ నగరంలో కాలుష్య సమస్య తీవ్రంగా ఉందని చెప్పవచ్చు. రాష్ట్రంలోనే అతిపెద్ద నగరంగా ఉన్న విశాఖలో కాలుష్యం సమస్య ఇప్పటిది కాదు. కొన్ని దశాబ్దాలుగా ఉన్నది. విశాఖ పోర్టు కాలుష్యాన్ని అరికట్టాలని కొన్ని దశాబ్దాలుగా పాత నగరం ప్రజలు కోరుతున్నారు. ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నామని పోర్టు యాజమాన్యం చెబుతోంది. కాలుష్యం నివారణకు కొన్ని చర్యలు తీసుకున్న పరిస్థితి కూడా ఉంది. అందులో ప్రధానంగా లక్షల సంఖ్యలో నగర పరిధిలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పోర్టు చుట్టూ 20 అడుగుల ఎత్తు మేర ప్రహరీ నిర్మించారు. పొల్యూషన్ మోనిటరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కాలుష్యాన్ని నివారించే చర్యలు చేపట్టారు. అదే సమయంలో పోర్టు యాజమాన్యం వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. కాలుష్యం వెదజల్లకుండా షెడ్లు నిర్మిస్తే మరింత ప్రయోజనం కలుగుతుందని భావిస్తున్నారు. ఈ ప్రాంతం నుంచి, ముఖ్యంగా దక్షిణ నియోజవర్గం నుంచి ఎన్నికయ్యే ప్రజా ప్రతినిధులు కూడా ఎన్నికలకు ముందు పోర్టు కాలుష్యాన్ని అరికడతామని హామీ ఇవ్వడం, గెలిచిన తర్వాత మరిచిపోవడం జరుగుతూనే ఉంది. వారి తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నగరంలో కాలుష్యం పెరగడానికి మరొక కారణం మోటారు వాహనాల సంఖ్య గణనీయంగా పెరగడమే. నగరంలో అన్ని రకాల మోటార్ వాహనాలు కలిపి సుమారు 5 లక్షలు వరకు ఉన్నాయి. ఈ వాహనాల ద్వారా వెలువడే కాలుష్యం తక్కువగా ఉందని చెప్పలేం. సైలెన్సర్‌లు ద్వారా విలువడే ఇందన కాలుష్యంతో పాటు,శబ్ద కాలుష్యం కూడా అధికమే. వీటితో కూడా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. జివిఎంసి నిర్లక్ష్యంతో నీటి కాలుష్యం పలుచోట్ల ఉంటుంది. కుళాయిల కోసం ఏర్పాటు చేసిన పైపులైన్లు పురాతనమైనవి కావడంతో, కొన్నిచోట్ల పైపులైన్లు మురికినీటి కాలువలతో కలిపి ఉండటం వల్ల కూడా, సరఫరా అవుతున్న మంచినీరు కాస్త కాలుష్యానికి గురవుతుంది. ఈ నీటిని సేవించిన ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

లంకెలపాలెం వంటి ప్రాంతంలో ఉన్న ఫార్మాసిటీ లోని పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం కూడా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఇక కొత్తగా ప్లాస్టిక్ కాలుష్యం కూడా రంగంలోకి వచ్చింది. ప్లాస్టిక్ నియంత్రించాలని ప్రభుత్వాలు గత కొన్నాళ్లుగా చెబుతున్నా, ప్రజలు ఖాతరు చేయడం లేదు. ప్రతి ఏటా జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటారు. రకరకాల కాలుష్యాలను నియంత్రించడానికి, నిర్మూలించడానికి అందుకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజలలో పర్యావరణం పట్ల మరింత అవగాహన పెంచడం దీని ఉద్దేశం. ఈ దిశగా ఏటా ఒక ప్రత్యేక థీమ్ ప్రతిపాదించి, అది ప్రపంచ నలుమూలల అమలు జరిగే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది. 2025 సంవత్సరానికి అమలుపరిచే థీమ్ 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఓడించండి... లేదా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించండి'అని ప్రకటించారంటే, ప్లాస్టిక్ భూతం ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పర్యావరణ పరిరక్షణకు 1986లో ప్రభుత్వం చట్టం చేసింది. ఈ చట్టాన్ని అతిక్రమించేవారు శిక్షార్హులు.పర్యావరణ పరిరక్షణ కోసం నగరంలో కొన్ని స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయి. గ్రీన్ క్లైమేట్ అనే సంస్థ ఈ విషయంలో ప్రతి ఏటా ప్రజలకు అవగాహన కలిగించడంతో పాటు, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతోంది. ఇందులో భాగంగా వర్షాకాలంలో నగర పరిధిలోని కొండ ప్రాంతాలలో, అటవీ ప్రాంతాలలో 'విత్తన బంతుల'ను విసిరే కార్యక్రమాన్ని విరివిగా చేపడుతున్నారు. విద్యార్థులతో కూడా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఇతోధికంగా తోడ్పాటు అందిస్తున్నారు.

పర్యావరణం హాని వల్ల జరిగే ముఖ్యమైన ఆరోగ్యం నష్టం ఊపిరి తిత్తుల వ్యాధి సోకడం. వీటితో పాటు ఆస్తమా, ఊపిరితిత్తుల క్యాన్సర్, న్యూమోనియో, కంటి శుక్లాలు వంటి వ్యాధులు సోకుతాయని కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద తెలిపారు.

సాగులో సమగ్ర యాజమాన్య చర్యలు పాటించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:సాగులో సమగ్ర యాజమాన్య చర్యలు పాటించడంతో పాటు యాంత్రికరణ పద్ధతులను అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించవవచ్చునని వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు రైతులకు సూచించారు. మండలంలో బుధవారం నెల్లిపూడి, వేంపాడు, ఉద్దండపురం గ్రామాల్లో వికసిత కృషి సంకల్ప అభయాన్ ఈ కార్యక్రమాన్ని బిసిటి-కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహించారు. వాణిజ్య పంటల పరిశోధన సంస్థ (రాజమండ్రి) సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె ప్రభాకర్ రావు మాట్లాడుతూ, రైతులు సంయుక్తంగా కలిసి వ్యవసాయం చేయడం ద్వారా ఒకే యాజమాన్య పద్ధతులను పాటించడంతో అన్ని రకాల సమస్యలని, చీడపీడలని నియంత్రించవచ్చునని తెలిపారు. ఇందుకోసం రైతు ఉత్పత్తిదారుల సంస్థగా ఏర్పడడం ద్వారా కేంద్ర ప్రభుత్వ సహాయం కూడా లభిస్తుందని వివరించారు. కొబ్బరి వంటి దీర్ఘకాలిక తోటలలో విత్తన ఎంపిక చాలా కీలకం కాబట్టి నాణ్యమైన, పొట్టి రకాలను ఎంపిక చేసుకోవడం ద్వారా కాయల దింపు కూడా సులభంగా ఉంటుందని వివరించారు. బిసిటి కషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ఎద వరి సాగు చేయడం ద్వారా ఖర్చులు గణనీయంగా తగ్గించవచ్చని, ప్రకృతి వైపరీత్యాలను, చీడపీడలను తట్టుకునేలా సాగు చేయగల రకాలను పద్ధతులను వివరించారు.



అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త

ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.శివ మాట్లాడుతూ కొబ్బరిలో తట్టుకాయల నియంత్రణ, కొమ్ము పురుగు, ఎర్రముక్కు పురుగు, బంక తెగులు, తెల్ల దోమల యాజమాన్య చర్యలను వివరించారు. వరి పంటకు ముందుగా నవధాన్యాల పచ్చిరొట్ట సాగు చేసి, నేలలో కలియ దున్నడం ద్వారా నేల సారవంతం అవుతుందని, రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని వివరించారు. జీవన ఎరువులు, ట్రైకోడెర్మా చివరి దమ్ములో చల్లుకోవడంతో తెగులు రాకుండా పంటను కాపాడవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లపై వాహనాలు నిలిపితే చర్యలు

ప్రజాశక్తి-చింతపల్లి:చింతపల్లి ప్రధాన రహదారిపై వాహనాలు నిలిపినా, చిన్నచిన్న దుకాణాలు ఏర్పాటు చేసి రాకపోకలకు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని చింతపల్లి ఎస్సై ఎం.వెంకటరమణ హెచ్చరించారు. సబ్ డివిజన్ ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు, సీఐ ఎం. వినోద్ బాబు పర్యవేక్షణలో బుధవారం జరిగిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి హనుమాన్ జంక్షన్ కూడలి వరకు ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించినట్టు ఎస్సై తెలిపారు. సంతబయలు, పాత బస్టాండు కూడలి, రంగ సెంటర్, మండల పరిషత్ కార్యాలయం వద్ద రహదారిపై వాహనాలు పార్క్ చేయడం, వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు. రహదారులపై వాహనాలు నిలిపితే, దానికి సంబంధిత వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు సహకరిస్తే మాత్రమే ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన ఆకాంక్షించారు.